


దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 115 ఆదివారం 27-04-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..

# అన్నలకు మరో ఎదురుదెబ్బ



## కర్రిగుట్టల్లో భారీ ఎన్ కౌంటర్.. 38 మంది మృతి?

### ఒక జవాన్ కు తీవ్రగాయాలు_ కీలక దశకు భద్రతా దళాల కూంబింగ్!

### తెలంగాణ -ఛత్తీస్గఢ్ సరిహద్దులో హై టెన్షన్

**హైద్రాబాద్ ఏప్రిల్ 26**
మావోయిస్టు అగ్రనేతలే టార్గెట్గా ఛత్తీస్గఢ్ -తెలంగాణ సరిహద్దుల్లోని కర్రిగుట్టల్లో కేంద్ర భద్రతా బలగాలు చేపట్టిన కూంబింగ్ లో భాగంగా భారీ ఎన్ కౌంటర్ జరిగినట్లు తెలుస్తోంది. ఈ ఎన్ కౌంటర్లో 38మంది మావోయిస్టులు మృతి చెందినట్లు ప్రచారం జరుగుతోంది. భారీ సంఖ్యలో మావోయి స్టులు ఉన్నారనే పక్కా సమాచారంతో కర్రిగుట్టల్లో భద్రతా దళాలు వరుసగా ఐదో రోజు కూడా గాలింపు చర్యలు చేపట్టాయి. కేంద్ర పారమిలటరీ బలగాలు, ఛత్తీస్గఢ్ పోలీసులు పూజారి కాంకేర్, భీమవరంతో పాటు కస్తూరిపాడు.గంజపర్తి, నంబి,ప్రాంతాల్లో సెర్చ్ ఆపరేషన్ కొనసాగిస్తు న్నాయి. ఈ క్రమంలో శుక్రవారం చోటు చేసుకున్న ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతిచెందినట్లు అధికారులు ధృవీ కరించగా కర్రిగుట్టల్లో జరిగిన ఎన్ కౌంటర్లో మావోయిస్టులు భారీ సంఖ్యలో చనిపోయినట్లు తెలుస్తోంది. దీన్ని అధికారి కంగా ధృవీకరించాల్సి ఉంది. ఓ జవాన్ సైతం తీవ్రంగా గాయపడినట్టు సమాచారం.

**ఆకాశ మార్గాన హెలికాప్టర్ తో బాంబుల వర్షం..**
ఐదు రోజులుగా సాగుతున్న సెర్చ్ ఆపరేషన్లో తీవ్రమైన ఎండ భద్రతా బలగాలకు ఇబ్బందిగా మారడంతో హెలికాప్టర్లు, డ్రోన్ల సాయంతో మావోయిస్టులు ఉన్న స్థావరాలను గుర్తించి బాంబులు వర్షం కురిపిస్తున్నట్లు తెలుస్తోంది. కూంబింగ్ కారణంగా అడవుల్లో నుంచి వినిపిస్తున్న భారీ శబ్దాలు, తుపాకుల మోతలతో స్థానిక అదివాసీలు గిరిజనులు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. కాగా కూంబింగ్ ఆపాలని ఇప్పటికే మావోయిస్టులు, పౌర హక్కుల నేతలు ప్రభు త్వానికి విజ్ఞప్తి చేశారు. శాంతి చర్చలతో



సమస్య పరిష్కారం అవు తుందని తాము భావిస్తున్నామని అయినా ప్రభుత్వం భిన్నంగా ఆలోచిస్తోందని నిన్న బస్తర్ మా వోయిస్టు పార్టీ ఇన్చార్జి రూపేశ్ లేఖ విడుదల చేసిన సంగతి తెలిసిందే. అయినా సైన్యం మాత్రం సెర్చ్ ఆపరేషన్ కంటిన్యూ చేస్తోంది....

**హిడ్మానునే టార్గెట్ చేసిన కేంద్ర బలగాలు? ..**
ఆపరేషన్లో సాధారణ మావోయిస్టులతోపాటు పార్టీ అగ్ర నేతలైన హిడ్మా, దేవా, కేశవ్, సహేవ్ వంటి వారిని టార్గెట్గా చేసుకుని భద్రతా దళాలు కూంబింగ్ నిర్వహిస్తు న్నట్టు తెలుస్తోంది. నాలుగు రోజులుగా అడవుల్లోకి దూసుకు పోతున్న బలగాలు ఇవాళ కీలక పురోగతి సాధించినట్లు తెలుస్తోంది. తాజాగా తరువాయి మావోయిస్టు అగ్రనేతలు భద్రతా దళాల వల యంలో చిక్కుకుపోయినట్లు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. దీంతో కర్రిగుట్టల నుంచి ఏ క్షణంలోనైనా సంచలన సమాచారం వెలువడే అవకాశం ఉందనే ప్రచారం సాగుతోంది

**కర్రేగుట్టలో కాల్పులు ఆపాలి....**
**పౌర హక్కుల సంఘాలు**
హన్మకొండలో పౌర హక్కుల సంఘాలు అత్యవసర సమావేశం నిర్వహించాయి. పోలీసులు వెంటనే కాల్పులను ఆపాలని, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. అయితే గతంలోనే కేంద్ర హెూంమంత్రి అమిత్ షా దేశంలో మావోయిస్టుల ఆనవాళ్లు కూడా లేకుండా చేస్తానని తేల్చి చెప్పగా.. తాజాగా జరుగు తున్న ఎన్ కౌంటర్లు తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి. మవోయిస్టు నేతలు శాంతి చర్చలకు సానుకూలంగా ఉన్నప్పటికీ ఎన్ కౌంటర్లు చేయడంపై తీవ్రస్థాయిలోకర్రిగుట్టల్లో భారీ ఎన్ కౌంటర్ వార్తల నేపథ్యంలో విమర్శలు వస్తున్నాయి

## బీఆర్ఎస్ లేకపోతే తెలంగాణ లేదు

### తెలంగాణ లేకపోతే ఇంత అభివృద్ధి ఉండేది కాదు
### సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు వ్యాఖ్య



**వరంగల్,ఏప్రిల్26:**
బీఆర్ఎస్ లేకపోతే తెలంగాణ లేదు.. తెలంగాణ లేకపోతే ఇంత అభివృద్ధి ఉండేది కాదని ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. తెలంగాణ ప్రజల పక్షంలోనే బీఆర్ఎస్ ఉంటుంది అని హరీష్ రావు పేర్కొన్నారు. వరంగల్ జిల్లా చేరుకున్న మాజీమంత్రి హరీష్ రావు కి బీఆర్ఎస్ నేతలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభా ఏర్పాట్లను ఆయన దగ్గరుండి పరిశీలించారు. సభకు వచ్చే కార్యకర్తలకు, నాయకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఇక, హరీష్ రావు మాట్లాడుతూ.. వరంగల్ జిల్లాలో అతి పెద్ద సభకు వేదిక నిలిచింది.. ఇప్పటికి సభ ఏర్పాట్లు-పూర్తయ్యాయి.. ఇప్పటికే జనం సభకి తరలి వస్తున్నారు.. మాయ మాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ఒక్క పథకం ఇవ్వడం లేదని హరీష్ రావు ఆరోపించారు. వాళ్ళు చెప్పిన పథకాలు ఇవ్వక పోయినా.. గతంలో ఉన్న పథకాలు అమలు చేయడం లేదన్నారు. శృతి లేని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ ఆదాయం తగ్గిపోయింది..

## గులాబీమయమైన ఓరుగల్లు..

### రజతోత్సవ సభకు సిద్ధమైన ఎల్కతుర్తి

### భారీగా ఏర్పాట్లు చేసిన బిఆర్ఎస్ శ్రేణులు



**వరంగల్,ఏప్రిల్26:** వరంగల్ నగరం గులబీమయంగా మారింది.ఎక్కడ చూసినా గులాబీ జెండాలు రెపరెపలాడుతున్నాయి. ఉద్యమ పార్టీగా ఆవిర్భవించి.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా 14 ఏళ్ల పాటు-సుదీర్ఘంగా పోరాటం చేసి.. ఎన్ని అవమానాలు ఎదురైనా.. ఉద్యమమే ఊపిరిగా.. రాష్ట్రాన్ని సాధించుకోవాలన్న కసితో పోరాడి చివరకు తెలంగాణ రాష్ట్ర సమితి అనుకున్నది సాధించింది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటే లక్ష్యంగా 2001 ఏప్రిల్ 27వ తేదీన కేసీఆర్ టీఆర్ఎస్ పార్టీని స్థాపించారు. ఈ గులాబీ పార్టీ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించింది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత.. వరుసగా రెండుసార్లు అధికారంలోకి వచ్చింది. ఇక, 2022లో టీఆర్ఎస్ను కేసీఆర్.. భారత రాష్ట్ర సమితిగా మార్చారు. ప్రస్తుతం ప్రతిపక్ష హోదాలో ఉన్న ఈ కారు పార్టీ ఆవిర్భవించి 27 నాటికి 25 ఏళ్లు పూర్తి చేసుకుంటుంది. ఈ నేపథ్యంలో రజతోత్సవ సభను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు బీఆర్ఎస్ పార్టీ వరంగల్ వేదికగా భారీ బహిరంగ సభను నిర్వహిస్తోంది. బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తి మండలంలో ఆదివారం నిర్వహించబోతున్నారు. ఈ రజతోత్సవ సభను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కారు పార్టీ.. తన బలం, బలగాన్ని అధికార పార్టీకి మాత్రమే కాకుండా దేశమంతా మరోసారి చూపించాడానికి సిద్ధమైంది. ఇందు కోసం 1,213 ఎకరాల విస్తీర్ణంలో సభా ప్రాంగణాన్ని ఏర్పాటు చేస్తున్నారు. మరో 154 ఎకరాల్లో ప్రధాన వేదికను సిద్ధం చేశారు. సుమారు 500 మంది ముఖ్య నేతలు కూర్చునేలా భారీ వేదికను తయారు చేశారు. అలాగే, వాహనాల పార్కింగ్ కోసం 1,059 ఎకరాల్లో విశాలమైన స్థలాన్ని బీఆర్ఎస్ పార్టీ కేటాయించింది. అలాగే, సభకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యేకమైన ఏర్పాట్లు- చేశారు. సుమారు 10 లక్షల వాటర్ బాటిల్స్, 16 లక్షల మజ్జిగ ప్యాకెట్లు-, 6 అంబులెన్స్లు, 12 వైద్య శిబిరాలు, 1,200 తాత్కాలిక మరుగుదొడ్లను కూడా ఏర్పాటు- చేశారు. ఇక, పార్కింగ్ కోసం 2,000 మంది వాలంటీ-ర్లు నిరంతరం విధులు నిర్వహించనున్నారు. అంతేకాదు.. విద్యుత్ సమస్య రాకుండా 250 జనరేటర్లను ఏర్పాటు- చేశారు. ఇక, ఈ సభకు రాష్ట్ర నలుమూలల నుంచి భారీగా ప్రజలు తరలి రానున్నారని పార్టీ నేతలు తెలియజేస్తున్నారు.

### చింతగుప్పలో ఘనంగా జరిగిన ఊకె ( ఉయికే)

## "ఆదివాసీ కోయతుర్ తెగ వారి జాతర"

మా సంస్కృతి పండుగలకు ప్రభుత్వం చేయూత లేకుంటే మా భవిష్యత్తు తరాలు ఈ సంస్కృతి సంప్రదాయాలను వదిలేస్తారు అంటు ఆవేదన పడుతున్న తలపతులు, పెద్దలు.

**3 రోజులు పాటు ప్రకృతి ఒడిలో అత్యంత కోలాహలంగా జరిగిన జాతరలో వివిధ రాష్ట్రాల్లో ఉన్న ఊయిక వంశస్తులను సమీకరణ చేయడానికి ఒక నెల పట్టింది అంటున్న తళపతి ఊకె చంద్రయ్య , (చిన్న నల్లబెల్లి,దుమ్ముగూడెం మండలం.)ఈ రోజుల్లో ఎంతో ఖర్చుతో కూడుకున్న పండుగ.**

**- ఆదివాసీ సంస్కృతి జాతరలు (పండుగలు ) కనుమరుగయ్యే ప్రమాదం పొంచి ఉన్నది, ప్రభుత్వం చేయూత ఇవ్వాలి.**

లేకుంటే అన్య సంస్కృతుల వ్యాపకాలతో ఆదివాసుల మనుగడ ఏటికెటా ప్రశ్నార్థకమవుతుంది

ఆదివాసి 9 తెగల సమన్వయకర్త , కోయ పున్నెం ధర్మ ప్రచారక్ చుంచు రామకృష్ణ (డి ఇ)

**"భద్రాద్రి కొత్తగూడెం, మండలం దుమ్ముగూడెం , చింతగొప్ప గ్రామంలో ఊకే వారి ఇలా వేల్పు జాతర ఈ నెల 23,24, 25 తారీకుల్లో ఘనంగా జరిగింది. మూడు రోజులుగా జరిగే ఈ జాతర ఊకె వంశస్థుల ఇల వేల్పు చిన తూల్ పెద్ద తూల్ స్వామిని అత్యంత ఆదివాసీ ధార్మిక సంప్రదాయాల నడుమ సంబురంగా నడిచింది. ఉయికె వంశస్థులు మహిళలు పురుషులు అనే తేడా లేకుండా అబాల గోపాలం డోలి వాయిద్యాల నడుమ నృత్యాలు చేశారు. ఇలవేల్పులను అడవి నుండి పట్టుకొని రావడం అతర్వాత గద్దెలపై కొలువు తీర్చడం తర్వాత మళ్ళీ అడవికి పంపించడం ఈ తంతు మొత్తంగా 3రోజులు ఆసక్తిగా ముగిసింది"**

4 లో..



## శివాలయం ధ్వంసం చేస్తే స్పందించరా..

### మదర్సాలో పిల్లల దాడిపై చర్యలేవీ

### డిజిపిని కలిసి చర్చించిన ఎంపి రఘునందన్

**హైదరాబాద్,ఏప్రిల్26** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలో శివాలయం ధ్వంసం చేసినా పోలీసులు సకాలంలో స్పందించలేదని మెదక్ ఎంపీ రఘునందన్ తెలిపారు. ఈ మేరకు తెలంగాణ డీజీపీ జితేందర్ రెడ్డితో ఘునందన్ రావు భేటీ- అయ్యారు. ఘటన మధ్యాహ్నం జరిగితే రాత్రి దాకా పోలీసులు రాలేదు.. కేవలం హిందువుల మీద 4 ఎఫ్ఐఆర్లు పెట్టారు.. నాలుగు పేర్లు రాసి ఆదర్స్ అని రాసి బీజేపీ, హిందూ కార్యకర్తలను ఇష్టం వచ్చినట్టు- అరెస్ట్ చేస్తున్నారు.. పక్కన ఉన్న మదర్సాలోని పిల్లలను కూడా హిందువులే పోలీసులకు అప్పజెప్పారు.. ఇప్పటికే 19 మంది జైలుకు పోయారు.. ఇంకా అరెస్ట్ చేస్తూనే ఉన్నారు.. సీసీ కెమెరాలు బాగున్నాయి.. కమాండ్ కంట్రోల్ ఉందని పోలీసులు.. రాత్రి దాకా ఎందుకు స్పందించలేదు అని డీజీపీని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు. అయితే, అక్కడ మదర్సలోఉన్న పిల్లలు ఈ దేశం పిల్లలు అని మీ ఎస్పీ చెప్పగలరా అని ఎంపీ రఘునందన్ రావు అడిగారు. టోపీ పెట్టుకుంటే మనోడు అని కాపాడుతున్నారు.. అక్కడ మదర్సలో ఉండే 12 ఏండ్లలోపు పిల్లలకు హిందూ సమాజంపై ద్వేషం ఎందుకు..నేర్పుతున్నారని ప్రశ్నించారు.

అక్కడ విగ్రహం పగిలిన తర్వాత మదర్స పిల్లలు లోపలికి పోయి వచ్చిన వీడియోలు ఎందుకు బయటకు రావు అని మండిపడ్డారు. రామాలయం జాగాలో మదర్స ఎట్లా వచ్చింది కలెక్టర్.. ఆ మదర్సలో ఉన్నోళ్లు ఏ దేశం వాళ్ళో చెప్పండి అని డిమాండ్ చేశారు. శివనగర్, సదాశివ పేటలో ఉన్నట్టు వంటి మదర్సలో ఉన్నోళ్లు ఏ దేశం వాళ్ళు అని అడిగారు. దీంతో పాటు- రాష్ట్రంలో ఉన్న ప్రతీ మదర్సలోని వారందరూ ఏ రాష్ట్రం, ఏ దేశం వాళ్ళు.. వారికి ఏం నేర్పిస్తున్నారో సీఎస్, డీజీపీ చూడాలన్నారు.

ఇక, ముత్యాలమ్మ దేవాలయం సంఘటన తర్వాత మీ ఇం-టె-లిజెన్స్ ఎందుకు వైఫల్యం చెందింది.. అక్కడ ఏం జరిగిందని గుమిగూడిన అందరినీ రిమాండ్ చేయడం ఎంత వరకు కరెక్ట్ అని రఘునందన్ రావు పేర్కొన్నారు.

# కాంగ్రెస్‌కు ప్రజలే బుద్ధి చెప్తారు

**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 26**

స్వచ్ఛందంగా ప్రజలు తరలివచ్చేందుకు సిద్ధంగా ఉన్నారు రజతోత్సవ సభకు అనేక మార్గాల్లో, అనేక వాహనాల ద్వారా వస్తున్నారు సూర్యపేట నియోజకవర్గం నుంచి మాజీ మంత్రివర్యులు జగదీశ్ రెడ్డి నాయకత్వంలో రైతులు ఎండ్ల బండ్ల ద్వారా సభాస్థలికి రెండు రోజుల క్రితం బయలు దేరగా నేడు హనుమకొండ పట్టణానికి చేరుకున్న వారికి స్వాగతం పలకడం జరిగింది రైతులు బండెనకబండి కట్టి బయలు దేరారు.ఆటో కార్మికులు ఆటోల్లో సభకు బయలుదేరుతున్నారు యువకులు సైకిల్, మోటార్ సైకిళ్ల ద్వారా సభకు చేరేందుకు సిద్ధం అవుతున్నారు ఈ 16 నెలల్లో రైతులను కాంగ్రెస్ తీవ్రంగా నష్టపరిచింది రైతుబంధు, రైతురుణమాఫీ, బీమా సౌకర్యానికి ఎగనామం పెట్టింది రైతులు లక్షలాదిగా తరలి సభను విజయవంతం చేద్దామని ఇప్పటికే వేలాదిగా బయలుదేరారు సభను విజయవంతం చేసేందుకు అన్ని వసతులు కల్పించాం ట్రాఫిక్ నియంత్రణకు ప్రైవేట్ వ్యక్తులను, పార్టీ వాలంటీర్లను ఏర్పాటు చేయడం జరిగింది సభకు వచ్చిన ప్రజలకు తాగునీరు, మజ్జిగను అందించనున్నాం.సభను విజయవంతం కాకుండా చేసేందుకు అడ్డంకులు సృష్టించాలని చూశారు సభను కచ్చితంగా విజయంతం చేస్తాం ప్రజలు



కేసీఆర్, కేటీఆర్, బీఆర్ఎస్ పార్టీని కోరుకుంటున్నారు రానున్న రోజుల్లో కాంగ్రెస్‌కు ప్రజలే బుద్ధి చెబుతారు కాగా దాస్యం వినయ్ భాస్కర్ ఎడ్ల బండి నడిపారు.రైతులకు శాలువా కప్పి సత్కరించారు మెమొంటోలు అందించారు.

# చేసిన సేవలకు గుర్తింపు ఫలితం డాక్టరేట్

**అరోరా స్కూల్ ఆఫ్ నర్సింగ్ చైర్మన్ తాళ్లూరి హరిబాబు సేవలకు అరుదైన గౌరవం**

**ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమి చెన్నై ఆధ్వర్యంలో డాక్టరేట్ పురస్కారం అందజేత**

**తెలుగు రాష్ట్రాల్లో హరిబాబు కి పలువురి ప్రశంసల వర్షం**

**తొలిసమయం కొత్తగూడెం ఏప్రిల్ 26 :**

ఓ సాధారణ నిరుపేద కుటుంబంలో జన్మించి ఎన్నో ఆర్థిక, సామాజిక ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువులు పూర్తి చేసుకుని ఇంతింతై వటుడింతై అన్న చందంగా తాను సంపాదించిన దానిలో సమాజ సేవకు ఉపయోగిస్తూ, తనకున్న జ్ఞానాన్ని విద్యార్థులకు ఉచితంగా అందిస్తూ అరుదైన గౌరవం డాక్టరేట్ పురస్కారం అందుకున్నారు. పాల్వంచ పట్టణంలో అరోరా స్కూల్ ఆఫ్ నర్సింగ్ చైర్మన్ తాళ్లూరి తిరుణ హరిబాబు తెలుగు రాష్ట్రాల్లో విద్య, సామాజిక రంగాల్లో అందించిన సేవలకు తమిళనాడు రాష్ట్రంకు చెందిన ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమి (ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రిసెర్చ్ యూనివర్సిటీ) ఆధ్వర్యంలో శనివారం డాక్టరేట్ పురస్కారం అందుకున్నారు. ఇందులో భాగంగా సంస్థ ప్రతినిధులు డాక్టర్ అరుణ్ చిన్న దురయ్, డాక్టర్ శ్రీనాథ్, డాక్టర్ కృష్ణ మూర్తి, డాక్టర్ నరసింహ మూర్తి, డాక్టర్ రవి కుమార్ ల చేతులు మీదుగా డాక్టరేట్ గౌరవం అందుకున్నారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ బాల్యం నుంచి ఎదుర్కొన్న ఒడిదుడుకులను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. చిన్నతనం నుంచి పడ్డ కష్టాలు తనను ఉన్నత గౌరవ పురస్కారాన్ని అర్హుడిగా మార్చాయన్నారు. అనుకున్నది సాధించడం చదువుకునే వయసు నుంచి అలవాటని, అందుకే విద్యా సంస్థలు స్థాపించి పేద విద్యార్థులకు ఉచితంగా అందుబాటుకి విద్యను తీసుకొచ్చానన్నారు. తెలుగు రాష్ట్రాల్లో చదువుకునే



విద్యార్థులకు ఆర్థికంగా సహకరిస్తున్నామన్నారు. ఎంబీబీఎస్, బీఎస్సీ అగ్రికల్చర్ కోర్సులు చదివే విద్యార్థులకు ఫీజు కడుతున్నట్టు గుర్తు చేశారు. గణితంలో స్వయంగా ఇంటర్మీడియెట్ పుస్తకం రచించినట్టు హరిబాబు తెలిపారు. వీటితో పాటు వృద్ధులకు తన వంతుగా దుస్తులు, అన్నదానం ఇతరత్రా సహాయం అందిస్తున్నామన్నారు. గత నాలుగేళ్లుగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రలో విద్యా, సామాజిక రంగాల్లో సేవలు అందిస్తున్నమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత బాధ్యతగా పనిచేస్తానని తెలిపారు. హరిబాబు డాక్టరేట్ అందుకోవడం పట్ల తెలుగు రాష్ట్రాల్లో పలువురు ప్రముఖులు అభినందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

# భారీ బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన హరీష్ రావు



**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 26**

భారీ బహిరంగ సభ జరిపిన చరిత్ర వరంగల్ ది అని, అప్పుడు మహా గర్జన, ఇప్పుడు రజతోత్సవ సభకు వరంగల్ వేదికగా నిలిచిందనీ మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు పేర్కొన్నారు. శనివారం ఎల్కతుర్తి సభ వేదిక వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.రజతోత్సవ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివస్తున్నారనీ, పాదయాత్ర, ఎడ్లబండ్లు, సైకిల్ యాత్రగా, సొంత వాహనాలతో వస్తున్నారన్నారు. కేసీఆర్ ను చూడాలని, ఏ మాట్లాడుతరో స్పీచ్ వినాలని చాలా మంది ఉత్సాహం చూపిస్తున్నారనీ చెప్పారు.ఇది రజతోత్సవమే కాదు, నిజంగా పండుగే అని బీఆర్ఎస్ లేకపోతే తెలంగాణే లేదు, అభివృద్ధే కాకపోవు అని అన్నారు. సమైక్య రాష్ట్రంలో కరువు కాటకాలు, వలసలు, ఆత్మహత్యలకు తెలంగాణ నిలయంగా ఉంటుండేదని, ఈ ప్రాంతానికి విముక్తి కలిగించిన, ఆత్మగౌరవ బావుటా ఎగరేసిన పార్టీ బీఆర్ఎస్ అని ఆయన చెప్పారు. నాడు అధికారంలో ఉండి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలిపింది, ప్రతిపక్షంలో ఉంటూ కాంగ్రెస్ మెడలు వంచి ప్రజల పక్షాన నిలిచింది కూడా బీఆర్ఎస్సే అని అన్నారు.ప్రజలు ఏ అవకాశం ఇచ్చినా వారి కోసమే పనిచేసినం అని, ఏ కష్టం వచ్చిన ప్రజలు బీఆర్ఎస్ వైపు చూస్తున్నరనీ చెప్పారు. కేసీఆర్ రావాలని కాంక్షిస్తున్నరనీ, ఏడాదిలో పాలు ఏవో..? నీళ్లేవో తేలిపోయినయ్ అని అన్నారు. ఒక్క పథకాన్ని అమలు చేయలేదని, గతంలో ఉన్న పథకాలకు కోత పెట్టిన్రు అని ఆరోపించారు. ఏడాదిన్నరగా ఫీజు రీయింబర్స్ మెంట్ కు రూపాయి కూడా నిధులివ్వకపోవడంతో విద్యార్థులు రోడ్డున పడే పరిస్థితి వచ్చిందన్నారు. కేసీఆర్ కిట్టు, రైతుబంధు బంద్వైనయ్, బతుకమ్మ చీరలు లేవు, కల్యాణ లక్ష్మి, పిల్లలు పుట్టిన తర్వాత కూడా వచ్చే పరిస్థితి లేదు అన్నారు. తులం బంగారం దేవుడెరుగు, శ్రుతి లేని, గతి లేని ప్రభుత్వం తయారైందన్నారు. మంత్రులు తలో మాట మాట్లాడుతున్నరనీ, ఏటా 12 శాతం రాష్ట్ర ఆదాయం పెంచింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. సంపద పెంచి, పేదలకు పంచిందనీ గుర్తు చేశారు. కాంగ్రెస్ వచ్చిన తర్వాత ప్రభుత్వ ఆదాయం మైనస్లోకి వెళ్లిందనీ, జీఎస్టీ తగ్గిందని, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల ఆదాయం పడిపోయిందనీ ఆరోపించారు. ప్రభుత్వ చేతగాని తనంతో అన్ని ఆదాయాలు తగ్గాయన్నారు.రేవంత్ రెడ్డి మాటల మనిషిగా నిలిచారనీ, దేవుళ్ల మీద ఒట్లు పెట్టి దేవుళ్లను, రైతు బంధు వేస్తానని అసెంబ్లీలో చెప్పి శాసనసభను మోసం చేశారన్నారు. అందుకే రైతులు ఇవ్వాళ కేసీఆర్ వైపు చూస్తున్నరనీ, రైతు రాజ్యం బీఆర్ఎస్ తోనే సాధ్యమైందన్నారు. ప్రపంచంలో నగదు బదిలీ చేసిన రాష్ట్రం ఏదీ లేదనీ, పీఎం కిసాన్, అనేక రాష్ట్రాల్లో రైతుబంధు రావడానికి చాంపియన్ బీఆర్ఎస్సే అని పేర్కొన్నారు. నీటి తీరువా లేని, కరెంటు బిల్లు లేని రాష్ట్రం తెలంగాణ అని, రైతులకు అద్భుతమైన పాలన అందించిందన్నారు. ఏ ఊరిలో బండ్లు సరిపోతలేవు, బస్సులే కాక లారీల్లో రావడానికి రైతులు ఉత్సాహంగా ఉన్నరనీ తెలిపారు. కాంగ్రెస్ వచ్చిన తర్వాత రుణమాఫీ కాలే, సాగునీరు రాలే, నీళ్లు లేక కాదు, పాలన చేతకాక అని హరీష్ రావు పేర్కొన్నారు. దేవాదుల మోటర్లు 45 రోజులు ఆలస్యంగా ప్రారంభమైనయనీ లక్షల ఎకరాలు ఎండినయ్ అన్నారు.సమ్మక్క సారక్క కట్టినం, మోటర్లు ఉన్నయి, మెయింటనెన్స్ ఇవ్వక వరంగల్లో 700 కోట్ల పంటలు ఎండబెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమని ఆరోపించారు.కృష్ణా జలాల్లో తాత్కాలిక ఒప్పందం ప్రకారం 34 శాతం వాటా ఉందనీ, 25 శాతం వాడుకోని దద్దమ్మ ప్రభుత్వం ఇది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మం, నల్గొండ, మహబూబ్నగర్ నీళ్లుండి పంటలు ఎండబెట్టిందన్నారు. శ్రీశైలం, సాగర్లో నీళ్లున్నా కాంగ్రెస్ చేతగాని తనంతో సకాలంలో మోటార్లు ఆన్ చేయక పంటలు ఎండబెట్టిందన్నారు. నెట్టెంపాడు, కోయిల్సాగర్, భీమా, కల్వకుర్తిలో నీళ్లున్నా వాడుకోలేని దుస్థితి ఉందన్నారు. రైతుబంధు, రైతుభీమా, పెండింగ్ ప్రాజెక్టులు కట్టి ధాన్యం ఉత్పత్తి లో తెలంగాణ ముందుదనీ గుర్తు చేశారు. అందుకే రాష్ట్రంలో రైతులు అంచనాలను మించి వస్తరు అని హరీష్ రావు పేర్కొన్నారు. కేసీఆర్ ప్రసంగం వినాలని కాంగ్రెస్ నాయకులే ఎక్కువ మాట్లాడుకుంటున్నరనీ చమత్కరించారు.మీరు ఎన్ని టెన్షన్లు పడ్డా వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని అన్నారు. రాష్ట్రంలో ప్రజలను ఏకం చేసి స్వచ్ఛందంగా తరలిరావాలనీ, కావాలని ప్రభుత్వం, పోలీసులు ట్రాఫిక్ జామ్ చేయాలని చూస్తరు అని, వలంటీర్లు స్వీయ క్రమశిక్షణ పాటించాలనీ, కార్యకర్తలే పోలీసులు, వలంటీర్లుగా సేవలందించాలనీ హరీష్ రావు సూచించారు.తెలంగాణ కేసీఆర్తోనే సాధ్యమైతుందని జయశంకర్ సార్ నమ్మి కేసీఆర్ వెంట ఉన్నారన్నారు. వరంగల్ ప్రజలు, చుట్టుపక్కల ప్రాంత ప్రజలు సహకరించాలనీ, ఇది బీఆర్ఎస్ సభ కాదు. ప్రజల సభ, ప్రజల కష్టాలను తీర్చే సభ అని, బీఆర్ఎస్ పుట్టిం తెలంగాణ కోసం, ప్రజల ఆలోచనల నుండి పుట్టిందన్నా జనం రారనేది లేదు,కార్యకర్తలు ఓపికతో పని చేయాలనీ, అందరూ సభా స్థలికి చేరుకునేలా చూడాలన్నారు. ప్రభుత్వం, పోలీసులు కుట్రకు చేసే అవకాశం ఉందనీ, గతంలో బీఆర్ఎస్ సభ సందర్భంలో వాపస్ పోవాలని పోలీసులు తప్పుడు సమాచారం చెప్పిండ్లు అని,సభ వద్ద జాగ లేదని, బండ్లు మలిపే కుట్ర చేసిండ్లు, తప్పుడు సమాచారం ఇచ్చిండ్లు అనే గుర్తు చేశారు. ఇప్పుడు అలా కాకుండా కార్యకర్తలు స్వీయ నియంత్రణతో పని చేయాలనీ.. వర్షం వచ్చినా సభను విజయవంతం చేయాలనీ హరీష్ రావు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీకి ప్రత్యేక జ్ఞాపికను అందజేసిన మంత్రి సురేఖ




**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 26**

భారత్ సమ్మిట్ గ్లోబల్ జస్టిస్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు, ఎల్ఓపీ రాహుల్ గాంధీ కి ప్రత్యేక జ్ఞాపికను అందజేసిన మంత్రి సురేఖ. సంతోషంగా స్వీకరించిన రాహుల్ థ్యాంక్యూ అంటూ బుద్ధుడి ప్రతిమను స్వీకరించిన రాహుల్ గాంధీ. గ్లోబల్ సమ్మిట్ హైదరాబాద్ లో నిర్వహించడం గొప్ప అవకాశంగా భావిస్తున్నామని మంత్రి సురేఖ స్పష్టీకరణ.

## ప్రతీ కార్మిక పనిప్రదేశం లో మేడే జెండా రెపరెప లాడాలి : ఏ జే రమేష్

**మే 20 న దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి సీఐటీయూ**




**తొలిసమయం, ఇల్లందు, ఏప్రిల్ 26**

కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మికులు బ్రిటిష్ కాలం నాటినుండు ప్రపంచ వ్యాప్తంగా చికాగో అమరవీరుల రక్త తర్పణం తో సాధించుకున్న కార్మిక హక్కులు, చట్టాలను నేడు నరేంద్రమోడీ కార్పోరేట్ శక్తులకు ఆకులంగా కార్మికులకు నష్టదాయకంగా 29చట్టాల స్థానే 4లేబర్ కోడ్లు తెచ్చారని వాటి అమలుకు పూనుకుంటున్నారని ఆకోడ్లు అమలులోకి వస్తేకార్మికులకు హక్కులు లేకుండాపోతాయని దేశవ్యాప్తంగా జాతీయ కార్మిక సంఘాలు ఆలోచించి మే 20 న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె కు పిలుపు నిచ్చాయని ఇల్లందు లో జరిగిన సీఐటీయు జనరల్ బాడీ సమావేశంలో సిఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ జె రమేష్ పాల్గొని మాట్లాడుతూ ముందు మే డే సందర్భంగా ప్రతీ పని ప్రదేశం వద్ద ,ప్రతి కార్మిక నివాస ప్రాంతాల లో మే డే జెండా రెపరెప లాడాలి అని ఆయన పిలుపు నిచ్చారు. మే దినోత్సవం సందర్భంగా ఆరోజంతా పండుగ వాతావరణం నెలకొల్పలని సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా కార్మిక వర్గ ఐక్యతను చాటాలని అన్నారు. మే డే స్ఫూర్తి తో మే 20 న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె ను అత్యంత పకడ్బందీగా జరపాలని ఆకాంక్షించారు. కల్లేపల్లి మరియా అధ్యక్షతన జరిగిన, జనరల్ బాడీ సమావేశంలో అబ్దుల్ నబి ,తాళ్లూరి కృష్ణ,సుల్తానా, చీమల రమణ, జీ ఉమాదేవి, షేక్ ఫాతిమా, కుమారి, సావిత్రి, ప్రమీల,సుజాత, రజిత, జయ,అంజలి,సుభద్ర, రాధ,లక్ష్మి, ప్రేమ్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## అమాయకులపై ఉగ్రవాదుల కాల్పులు క్షమించరాని నేరం

**తీవ్రవాదుల దిష్టిబొమ్మలకు ఉరి తో క్యాండిల్ ర్యాలీ**

**అమరవీరుల స్తూపం వద్ద దిష్టిబొమ్మల దహనం**

**కాల్పుల్లో మృతి చెందిన వారికి నివాళులు**

**పెద్దిరెడ్డి గోపి, నమ్మి జగదీశ్, అత్తులూరి అరుణ్, వనమాల సుదర్శన్ ఆధ్వర్యంలో 500 మందితో భారీ ర్యాలీ**

**తొలిసమయం కొత్తగూడెం ఏప్రిల్ 26 :**

జమ్మూ కశ్మీర్ పహల్గాంలోని బైసరన్ మైదాన ప్రాంతంలో ఉగ్రవాదులు కాల్పులకు తెగబడిన ఘటనను నిరసిస్తు పెద్దిరెడ్డి గోపి, నమ్మి జగదీశ్, అత్తులూరి అరుణ్, వనమాల సుదర్శన్ ఆధ్వర్యంలో 500 మందితో కలిసి తీవ్రవాదుల దిష్టిబొమ్మలను ఉరికి వేలాడదీసి స్థానిక రైతు బజార్ నుండి రైల్వేస్టేషన్, సూపర్ బజార్ మీదుగా కొత్తగూడెం బస్టాండ్ సెంటర్ అమరవీరుల స్తూపం వరకు భారత్ మాతాకీ జై, పాకిస్తాన్ డౌన్ డౌన్, టెర్రరిజం నశించాలనే నినాదాలతో భారీ క్యాండిల్ ర్యాలీ చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతు పర్యాటకులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపి చంపేయడం క్షమించారని నేరమని పేర్కొన్నారు. అమాయక భారత పర్యాటకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులను వెంటనే పట్టుకొని ప్రజలు చూస్తుండగానే బహిరంగ ప్రదేశాల్లో ఉరితీసి చంపాలని డిమాండ్ చేశారు. భారతదేశంలో ఎంతో శాంతిని సర్వమత సౌభ్రాతృత్వాన్ని ప్రదర్శిస్తుంటే కొన్ని విదేశీ శక్తులు భారత్ పై పగతో ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతుండడం సరైనది కాదన్నారు. ఇలాంటి ఘటనలతో భారత్ ఆత్మస్థైర్యం దెబ్బ తీయలేరని ప్రతి పౌరుడు పంజా బిగించి ఉగ్రవాదుల భరతం పట్టేందుకు భారత్ సిద్ధంగా ఉందన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. భారత్ లో ఉగ్రవాదుల చొరబాటును వెంటనే నిర్మూలించాలని ఉగ్రవాదులను గుర్తించి వారిని ఏరి పారేయాలని డిమాండ్ చేశారు. చనిపోయిన పర్యాటకుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.



# ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిధీగా సోషల్ మీడియా పనిచేయాలి

**పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి.**



**తొలి సమయం పాలకుర్తి ఏప్రిల్ 26**
ఈరోజు పాలకుర్తి మండలం అన్ని గ్రామాలకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్లతో పాలకుర్తి కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ మన ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ప్రజల సంక్షేమం ప్రవేశపెట్టి ముందుకు వెళుతున్న తరుణంలో కావాలని ప్రతిపక్ష పార్టీలు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తూ తప్పుడు రాతలు రాస్తూ ప్రజల ఆలోచన విధానాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారు. ఇలాంటి కార్యక్రమాలను మన పార్టీ సోషల్ మీడియా సైనికులు అడ్డుకొని ప్రజలకు వాస్తవాలను తెలియజేస్తూ ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి మరియు ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ తమ వంతు పాత్రను పోషించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీలో సోషల్ మీడియా పరంగా పనిచేస్తున్న ప్రతి ఒక్క కోఆర్డినేటర్ కి తప్పకుండా సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చారు. రానున్న స్థానిక ఎలక్షన్లలో ప్రభుత్వ పథకాలను మరియు వివిధ రకాల అవకాశాలు కల్పించిన విధానాన్ని ప్రతి గడపకు చేరే విధంగా ప్రతి ఒక్కరిని చైతన్యపరిచే విధంగా ఇటు ప్రజలను అటు ప్రభుత్వాన్ని కాపాడే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రానున్న స్థానిక ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ నాయకుల గెలుపు కోసము మీ వంతు కృషి చేయాలని మీరు కూడా అవకాశాలను వినియోగించుకోవాలని ఆ దిశగా అనుక్షణం ప్రజలకు అందుబాటులో ఉండి అన్ని కార్యక్రమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాలకుర్తి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గూడ రవీందర్ మరియు అన్ని గ్రామాలకు సంబంధించిన సోషల్ మీడియా కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# లబ్దిదారుల పక్రియ వేగవంతం చేయాలి

**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 26**
ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా రెండో దఫా గృహాల నిర్మాణాల కోసం లబ్ధిదారులను గుర్తించే ప్రక్రియ వేగంగా చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శనివారం వరంగల్ నగరం, బల్దియా పరిధి 18 డివిజన్ క్రిస్టియన్ కాలనీలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గుర్తింపు సర్వే తీరును క్షేత్ర స్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. రెండో దఫా ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపునకు సంబంధించి అర్హులేనా కదా అన్న విషయాన్ని భౌతికంగా పరిశీలించి, డేటా ఆధారం గా అధికారులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు నిర్వహిస్తున్న సర్వే విధానాన్ని కలెక్టర్ పరిశీలించి ప్రభుత్వ నిబంధనల మేరకు సమర్ధంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధల మేరకు అర్హుల గుర్తింపు అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతో జరగాలన్నారు. ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన ప్రతి 200 ఇండ్లకు నియమించిన ప్రత్యేక అధికారి అత్యంత జాగ్రతతో ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని అన్నారు.ఇందిరమ్మ కమిటీలు అందించిన జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే మంజూరు చేసే జాబితా నుంచి తొలగించాలని అధికారులకు సూచించారు. ఈనెల 30 వరకు అర్హతల పరిశీలన ప్రక్రియ పూర్తికావాలన్నారు. భూమి విస్తీర్ణం 60 గజాలకు మించకూడదని, గతంలో బేస్మెంట్, పిల్లర్స్ కట్టిన వారు ఇందిరమ్మ పథకానికి అర్హులుకారనే విషయాన్ని గుర్తించాలనీ, ఇందిరమ్మ ఇళ్ల పథకం



నకు ఎంపికైనవారు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుండి ప్రొసీడింగ్స్ అందిన తర్వాతే నూతన ఇండ్ల నిర్మాణానికి ముగ్గులు పోసుకుని ప్రారంభించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, హౌసింగ్ ప్రాజెక్ట్ అధికారి గణపతి, కార్పొరేటర్ వస్కుల బాబు, ప్రత్యేక అధికారి రమేష్, రెవెన్యూ అధికారి శ్రీనివాస్, వార్డ్ ఆఫీసర్, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టంపై రైతులు, ప్రజలు అవగాహనను పెంపొందించుకోవాలి

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**



**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 26**
హనుమకొండ జిల్లా దామెర మండల కేంద్రంలో నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన సదస్సులో పాల్గొన్న రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, హనుమకొండ భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూ భారతి చట్టంపై రైతులు, ప్రజలు అవగాహన పెంచుకోవాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా రైతులు ఎన్నో రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ధరణి అనేది రైతుల పాలిట శాపంలా దాపురించిందన్నారు. ధరణి వచ్చిన తర్వాత ఏదైనా పొరపాటును సవరించడానికి కూడా ఏ స్థాయిలోనూ స్పష్టత లేకపోవడంతో పాటు అధికారాలు లేవన్నారు. రైతులకు తమ భూమిపై సంపూర్ణ హక్కులు ఉన్నా రికార్డు వద్దకు వచ్చేసరికి ఇబ్బందికరమైన పరిస్థితులు వస్తున్న దృష్ట్యా ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి ధరణిని అధికారంలోకి వచ్చాక తీసేస్తామని హామీ ఇచ్చారని ఉన్నారు. రైతులకు సంపూర్ణమైన హక్కును కల్పించే విధంగా కొత్త చట్టం ద్వారా కృషి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు భూభారతి చట్టాన్ని తీసుకువచ్చారన్నారు. కొన్ని భూములు ధరణిలో కనబడకుండా పోయాయని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం రైతుల భూ సమస్యలను పరిష్కరిస్తుందన్నారు. రైతులు తమ సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. రాష్ట్రంలో భూ సమస్యలను పరిష్కరించేందుకు చట్ట బద్ధమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. గతంలో భూమీ సమగ్ర సర్వేను తీసుకువచ్చి పూర్తి చేయలేకపోయారని దీంతో రైతుల సమస్యలు అలాగే ఉండిపోయాయని అన్నారు. కానీ తమ ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చి మార్పు చేర్పులే కాకుండా, ఇంకా ఏవైనా కొత్త%ు% సమస్యలు ఎదురైనట్లయితే వాటికి కూడా పరిష్కారం చూపించాలనే ఉద్దేశంతో రాష్ట్రంలో ని నాలుగు మండలాలలో పైలట్ ప్రాజెక్టు కింద పూర్తిస్థాయిలో సర్వే చేస్తూ వచ్చిన దరఖాస్తులను పరిశీలించి భూభారతి చట్టం ద్వారా సమస్యలను పరిష్కరించనున్నట్లు తెలిపారు. భూభారతిలో ఏవైనా అంశాలు లేనట్లయితే వాటిని కూడా గుర్తించని ఉన్నట్లు పేర్కొన్నారు. ఏ చట్టం చేసిన ప్రజల అభివృద్ధి సంక్షేమం ఆధారంగా ఉండాలన్నారు. ఈ నెల 30వ తేదీ నాటికి పైలట్ ప్రాజెక్టు కింద చేపట్టిన నాలుగు మండలాల్లో పూర్తి చేసిన తర్వాత మే 1 నుండి 15వ తేదీ వరకు ప్రతి జిల్లాలో ఒక మండలానికి భూభారతి చట్టంపై అవగాహన కార్యక్రమాలు జరుగుతాయన్నారు జూన్ రెండవ తేదీ నుండి గ్రామాలలో సమగ్ర సర్వే నిర్వహించి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించనున్నట్లు పేర్కొన్నారు. ఆర్డీవో స్థాయిలోనే 90 శాతం వరకు భూ సమస్యల అసలు పరిష్కారం అవుతాయి అన్నారు.. గ్రామాలలో సర్వే పూర్తి అయిన తర్వాత సంబంధిత రైతుల వివరాలతో కూడిన ప్రదర్శించనున్నట్లు చెప్పారు. అధికారులే సమస్యలు పరిష్కరిస్తారని అన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రజా ప్రభుత్వం ముఖ్య లక్ష్యం అన్నారు. సమస్యలు ఉన్నవారు అధికారులను కలిసి పరిష్కరించుకోవా లన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసం తీసుకువచ్చిన భూభారతి చట్టంపై రైతులు ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు.అవగాహన సదస్సులో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టంపై జిల్లా వ్యాప్తంగా రైతులు ప్రజలకు అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ధరణిలో కొన్ని భూ సమస్యలను పరిష్కరించుకునే అవకాశం లేకపోయిందని అన్నారు. భూ సమస్యలను చట్టం ద్వారా పరిష్కరించుకునే అవకాశాన్ని కల్పించిందన్నారు. 2020లో జిల్లాలో సాదా బైనామా దరఖాస్తులు 40 వేల వరకు పెండింగ్ లో ఉన్నాయని , కోర్టులో స్టే ఉన్నందువల్ల, ముందున్న చట్టం వల్ల వాటిని పరిష్కరించలేకపోయినట్లు తెలిపారు. కొత్తగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టంలోని సెక్షన్ 6 కింద సాదా బైనమా దరఖాస్తులను పరిష్కరించే అవకాశం లభించిందన్నారు. దరఖాస్తులపై విచారణ జరిపించి పట్టాదారు పాస్ పుస్తకాలను ఇప్పించే అవకాశం ఉందన్నారు. రికార్డుల్లో చోటు చేసుకున్న పొరపాట్లను సరిదిద్దేందుకు సెక్షన్ 4 ద్వారా పరిష్కారం అవుతాయన్నారు. భూభారతి చట్టం లో అప్పీలు వ్యవస్థ అనే కీలకమైన అంశం ఉందన్నారు. భూభారతి చట్టంలో అప్పీలు వ్యవస్థ ఉన్నందున 90 శాతం వరకు భూ సమస్యలు జిల్లా స్థాయిలో పరిష్కారం అవుతాయని అన్నారు. హక్కు ఉన్న ప్రతి పట్టాదారు కు పాస్ పుస్తకం కల్పించి భూ వివాదాలన్నీ పరిష్కరించుకునేందుకు చట్టంలో ఉందన్నారు. రా నున్న కొద్దీ రోజుల్లో భూభారతి పోర్టల్ లో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు.ఈ అవగాహన సదస్సులో ముందుగా రాష్ట్ర ప్రభుత్వం సమస్యల పరిష్కారం కోసం తీసుకువచ్చిన భూభారతి చట్టంలోని అంశాలను పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించగా, చట్టంలోని మార్గదర్శకాలను పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ రైతులు ప్రజలకు చదివి వినిపించారు. అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు ప్రజలు భూ సమస్యలను తెలియజేయగా ఆర్డిఓ, అధికారులు భూభారతి చట్టం ద్వారా వాటికి లభించే పరిష్కారం మార్గాలు వివరించారు. ఈ సదస్సులో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, స్థానిక తహసిల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి, ఎంపీడీవో కల్పన, ఇతర అధికారులతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, పాల్గొన్నారు.

# అంతర్జాతీయ భారత్ సమ్మిట్ లో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**ఉగ్రవాదాన్ని తీవ్రంగా ఖండించిన యశస్విని రెడ్డి**




**తొలి సమయం తొర్రూరు ఏప్రిల్ 26**
సమావేశంలో మాట్లాడిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇటీవల జమ్ము కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు.వారు మాట్లాడుతూ.. ఉగ్రవాదం మన దేశానికి ఎదురు నిలిచే అతి పెద్ద ప్రమాదం. దేశ భద్రతకు ముప్పు వాటించే ఏదైనా చర్యను బలంగా నిరోధించాలి. మేం ప్రతిసారి శాంతి కోరుకుంటాం కానీ, దేశ విభజనను కోరే శక్తులకు కఠినంగా తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉంది. కాశ్మీర్ లో జరిగిన ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన అమరులకు నా ఘనమైన నివాళులు అర్పిస్తున్నాను. వారి త్యాగం వృథా కాకూడదు. దేశభద్రతను మరింతగా బలోపేతం చేసుకోవడం అవసరం. కేంద్ర ప్రభుత్వం దీని పట్ల తీవ్రమైన చర్యలు తీసుకోవాలని నేను కోరుతున్నాను. భారతదేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించేందుకు ప్రతి ఒక్కరూ తమ పాత్రను పోషించాలి. శాంతి, సుస్థిరత, అభివృద్ధి కోసం అందరం కలసి కృషి చేయాలి. వారి ప్రసంగం సభలోని ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. దేశ భద్రత, అభివృద్ధి, యువత పాత్రపై ఆమె చేసిన పిలుపు స్ఫూర్తిదాయకంగా మారింది. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీలు, వివిధ హోదాలో ఉన్న రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు, ప్రముఖులు, తదితరులు, ఉన్నారు..

# వివిధ గ్రామాలలో బారాస రాజతోత్సవ వాల్ పోస్టర్

**తొలి సమయం దంతాలపల్లి ఏప్రిల్ 26**



వరంగల్ లో 27న జరుగబోయే భారత రాష్ట్ర సమితి రజతోత్సవ సభకు సంబందించిన వాల్ పోస్టర్స్ ను మండలంలోని కుమ్మరి కుంట్ల గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు తండా రాములు ఆధ్వర్యంలో ప్రారంభించారు. గ్రామంలోని వివిధ కాలనీ లలో.... పోస్టర్స్ అంటించి రేపు జరుగబోయే భారీ బహిరంగ సభ కు మన గ్రామంనుండి అధికసంఖ్యలో హాజరు కావాలని గ్రామంలో తిరిగి పార్టీ కార్యకర్తలను, గ్రామస్థులను పార్టీ అధ్యక్షులు తండా రాములు , మాజీ ఎంపీటీసీ దుబాకుల వెంకన్న కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు మద్దిరాల వీరాస్వామి, పులుసు చంద్రమౌళి, దుబాకుల ఐలయ్య, పార్టీ సీనియర్ నాయకులు మంగి రామూర్తి, రాచకొండ రామూర్తి, తాటిమల్ల అనంతరావు,చిరగాని శ్రీను, కన్నా అంతయ్య, వల్లపు కృష్ణ, గంధసిరి రాములు, తోట వెంకన్న, ఐత వెంకన్న, బుడిగ ముత్తయ్య, పోలోజు పాపయ్య, పార్టీ కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# 27 న జరిగే రాజీతోత్సవ సభకు జన సమీకరణ కోసం ఇంటింటి ప్రచారం

**తొలి సమయం తొర్రూరు ఏప్రిల్ 26**



తొర్రూరు మండలంలోని రేపు జరగబోయే రజితోత్సవ సమావేశానికి టిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు గడపగడప తిరిగి రేపు సభను విజయవంతం చేయాలని జన సమీకరణ చేస్తున్న మహిళలు ఇంటింటి ప్రచారం చేస్తున్న మహిళా నాయకురాలు కనకపుడి సుచరిత, నారబోయిన మమత, పొడిశెట్టి శారద, న నబోయిన శోభ, మహ్మద్ హేమ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లా కలెక్టర్ అంగన్వాడి సెంటర్ల ను ఆకస్మికంగా తనిఖీ

**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 26**



జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా శనివారం నర్సంపేట మండలంలోని కమలాపురం, దాసరిపల్లి, ఖనాపురం మండలంలోని అంగన్వాడి సెంటర్ల ను ఆకస్మికంగా తనిఖీ చేయడమైనది. తనిఖీలో అంగన్వాడి సెంటర్ల లలో చేపట్టిన అభివృద్ధి పనులైన మరుగుదొడ్ల నిర్మాణం, మరమ్మత్తుల పనులను పరిశీలించారు. ఇందులో భాగంగా 15 అంగన్వాడీ సెంటర్లలో మరమత్తులు, 120 అంగన్వాడి సెంటర్లలో మరుగుదొడ్ల నిర్మాణం జరుగుతున్న పనులను పరిశీలించారు. అంగన్వాడి సెంటర్ల నిర్వహణ పరిశీలించి అంగన్వాడీ టీచర్లకు తగు సలహాలు సూచనలు ఇచ్చారు.ఈ సందర్శనలో జడ్పీ సీఈఓ రాంరెడ్డి, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, జిల్లా సంక్షేమ అధికారిబి రాజమణి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రమాదేవి ఇంటికి వెళ్లిన కవిత



తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 26
తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు గౌరవ ఎం.ఎల్.సీ శ్రీమతి కల్వకుంట్ల కవితక్క గారు వరంగల్ లోని బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకురాలు డా.హరి రమాదేవి ఇంటిని సందర్శించారు. ఈ సందర్భంగా తనను కలసిన వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పార్టీ అభిమానులతో ఆప్యాయంగా మాట్లాడుతూ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయడానికి అందరూ సహకరించాలని కోరారు. భవిష్యత్ రాజకీయాల్లో మహిళల ప్రాతినిధ్యం పెరుగుతున్నందున మహిళలు రాజకీయాల్లోకి మరింత చురుగ్గా పాల్గొనాలని అన్నారు. తమ ఇంటికి వచ్చిన విశిష్ట అతిథిని డా.హరి రమాదేవి శాలువా మరియు పూలమొక్కతో సత్కరించారు.

# మమ్ములను నమ్మండి!

## మా ప్రభుత్వ బడికే పిల్లలను పంపండి!!

### ప్రభుత్వ బళ్ళు ప్రజల భిన్న అభిప్రాయాలకులోను అవుతున్నాయి

"రోజురోజుకు ప్రభుత్వ బళ్ళపై ప్రజలు భిన్న అభిప్రాయాలకు లోను అవుతున్నాయి.పెద్దపెద్ద చదువులు పోటీ పరీక్షలు నెగ్గి ప్రభుత్వ ఉపాధ్యాయులు గా ప్రభుత్వ పాఠశాలల్లో జాయిన్ అవుతున్నారు. ఆ టీచర్స్ సామర్థ్యలకు సరిపోను ప్రభుత్వ బడుల్లో విద్యార్థులు ఉండడం లేదు. తల్లి దండ్రులు ప్రభుత్వ బడుల్లో పిల్లలను చదివించడానికి వెనుకడుతున్నారు అందుకు కారణాలు అనేకం ఉండవచ్చు! అలాంటి ప్రతికూల పరిస్థితుల్లో ప్రభుత్వ బడుల భలోపేతం చేయడం అనేది ఆయా ప్రభుత్వ బడుల్లో ఉపాధ్యాయిణీ, ఉపాధ్యాయుల పైన్నే ఆధార పడి ఉంటోంది, అదే ప్రయత్నంలో భాగంగా బలుపాల గ్రామం లోని ప్రాధమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రధానోపాధ్యాయురాలు తెలుకుంట్ల సునీత ఆధ్వర్యంలో వినూతన పద్దతిలో బడిబాట కార్యక్రమం చేపట్టారు"







తొలి సమయం మహబూబాబాద్ ఏప్రిల్ 26 : వేసవి సెలవుల్లో బడిబాటలో భాగంగా బలుపాల ప్రాథమిక పాఠశా ఉపాధ్యాయ బృందం ప్రధానోపాధ్యాయు రాలు తెలుకుంట్ల సునీత ఆధ్వర్యంలో వినూతన పద్దతిలో బడిలో పిల్లల్ని చేర్పించడానికి తల్లి దండ్రులను కలిశారు, ప్రభుత్వబడిపై తల్లి దండ్రులకు నమ్మకం కలిగే విదంగా ఇంటిఇంటికి వెళ్లారు తల్లి దండ్రుల తలలో నాలుకగా ఎంతో ప్రేమతో మాట్లాడారు.ముక్యంగా ప్రైవేట్ స్కూల్స్ ను ఆశ్రయించే తల్లి దండ్రులను ప్రాధేయ పూర్వకంగా కలిసి మాట్లాడారు. మమ్ములను నమ్మండి, పిల్లలను మా బడిలో చేర్పించండి, మీ పిల్లలు చదువులకు భరోసా ఇస్తున్నాం అంటూ నమ్మకాన్ని కల్పించారు. నాణ్యమైన విద్యతో పాటు ప్రత్యేక శ్రద్దను చూపేడుతాం, ఈ ఒక్క సారి నమ్మండి, మా సేవలను మీరు పరీక్షించండి , పిల్లలు భవిష్యత్తును వ్యక్తిగత బాధ్యతగా భావిస్తూ విద్యా బుద్దులు నేర్పే బాధ్యత మాది అంటూ తల్లి దండ్రులకు ఉపాధ్యాయ బృందం చేరువయ్యింది, ప్రచారానికి ప్రేరణ పొందిన తల్లిదండ్రులు 25 మంది పిల్లలను చేర్పించుటకు సముఖత వ్యక్తం చేశారని ప్రధాన ఉపాధ్యాయులు తెలుకుంట్ల సునీత తెలిపారు. ప్రాథమిక పాఠశాల పేరెంట్స్ ఎన్ వెంకటేశ్వర్లు పరుశలింగం, డి. వెంకటేశ్వర్లు, బిక్షం విష్ణు వర్ధన్ సర్వీస్ నాగరాజు పి వెంకటేశ్వర్ ఉమా ఈ బడిబాట కార్యక్రమంలో పాల్గొన్నారు, వారు మాట్లాడుతూ.. పైసా ఖర్చు లేకుండా మా పిల్లలు మన ఊరి ప్రభుత్వ బడిలో బాగా చదువుతున్నారని, సకల సౌకర్యాలు ఉన్నాయని ప్రైవేటు పాఠశాలలకు పంపించే పిల్లల తల్లిదండ్రు లకు కరపత్రాల ద్వారా వివరించి ఒప్పించి నమోదుకై కృషిచేసారని. పూర్వ తల్లిదండ్రులు బడి గొప్ప తనానికి సాక్ష్యం గా నిలిచి స్పూర్తిఅయ్యారని, ప్రధానోపాధ్యాయురాలు పాఠశాల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా య బృందం మమత, టి రామారావు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ సైనికులారా కదలిరండి

**- బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను జయప్రదం చేయాలి - బచ్చన్నపేట మండల కోఆర్డినేటర్ ఎండి ఫిరోజ్ పిలుపు**



**జనగాం /బచ్చన్నపేట ఏప్రిల్ 26 తొలి సమయం న్యూస్**
వరంగల్ ఎల్కతుర్తిలో జరగబోయే భారత రాష్ట్ర సమితి పార్టీ రజతోత్సవ సభను జయప్రదం చేయాలని మండల బి ఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఎండి ఫిరోజ్ అన్నారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్రెడ్డి ఆదేశాల మేరకు వారు మాట్లాడుతూ గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్న తెలంగాణ ప్రాంతాన్ని అన్ని రంగాలలో అణిచివేత వేయబడుతున్న మన తెలంగాణలో కల్వకుంట్ల చంద్రశేఖర రావు 27 ఏప్రిల్ 2001 లో టిఆర్ఎస్ పార్టీ స్థాపించి ఎన్నో ఉద్యమాలు నడిపించి కేంద్ర ప్రభుత్వాన్ని మెడలువంచి 2014లో ప్రత్యేక తెలంగాణ కెసిఆర్ సారధ్యంలో సాధించుకున్నాం ఏర్పడిన తెలంగాణని బంగారు తెలంగాణ కావాలని ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు తీసుకొచ్చి ప్రజలకు అందించిన ఘనత కేసీఆర్ దని అన్నారు. తెలంగాణని అన్ని రంగాలలో దేశంలోనే అగ్రస్థానంలో నిలిపినఘనత కేసిఆర్ ది కానీ నేడు ఆచరణ అమలు కానీ హామీలు ఆరు గ్యారెంటీలు 420 హామీలు చెప్పి ప్రజలను మభ్యపెట్టి ఓట్లేసుకుని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నేడు 15 నెలలు అయినా కూడా ఒక్క హామీని కూడా అమలు చేయకుండా రాష్ట్రాన్ని అన్ని రంగాలలో విఫలం చేస్తూ అధికారం అంటే అవినీతి అనే చందంగా ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణను అన్ని రంగాలలో దివాలా తీస్తుంది కావున ప్రజలందరినీ మేల్కొని మళ్లీ సారే రావాలి కేసీఆర్ కావాలి అంటూ గ్రామ గ్రామాన రేపు ఉదయం 9 గంటలకు పార్టీ జెండాలను ఎగురవేసి బస్సులలో ప్రజలు ఉవ్వెత్తున బయలుదేరి వరంగల్లో ఎల్కతుర్తి జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవసభ జయప్రదం చేయాలన్నారు.

## చింతగుప్ప లో ఘనంగా జరిగిన ఊకె ( ఉయికే)

# "ఆదివాసీ కోయతుర్ తెగ వారి జాతర"

మా సంస్కృతి పండుగలకు ప్రభుత్వం చేయూత లేకుంటే మా భవిష్యత్తు తరాలు ఈ సంస్కృతి సంప్రదాయాలను వదిలేస్తారు అంటు ఆవేదన పడుతున్న తలపతులు, పెద్దలు.

**3 రోజులు పాటు ప్రకృతి ఒడిలో అత్యంత కోలాహలంగా జరిగిన జాతరలో వివిధ రాష్ట్రాల్లో ఉన్న ఊయిక వంశస్తులను సమీకరణ చేయడానికి ఒక నెల పట్టింది అంటున్న తళపతి ఊకె చంద్రయ్య , (చిన్న నల్లబెల్లి,దుమ్ముగూడెం మండలం.)ఈ రోజుల్లో ఎంతో ఖర్చుతో కూడుకున్న పండుగ.**

**- ఆదివాసీ సంస్కృతి జాతరలు (పండుగలు ) కనుమరుగయ్యే ప్రమాదం పొంచి ఉన్నది, ప్రభుత్వం చేయూత ఇవ్వాలి.**

లేకుంటే అన్య సంస్కృతుల వ్యాపకాలతో ఆదివాసుల మనుగడ ఏటికెటా ప్రశ్నార్ధకమవుతుంది

ఆదివాసి 9 తెగల సమన్వయకర్త , కోయ పున్నెం ధర్మ ప్రచారక్ చుంచు రామకృష్ణ (డి ఐ)

**"భద్రాద్రి కొత్తగూడెం, మండలం దుమ్ముగూడెం , చింతగొప్ప గ్రామంలో ఊకె వారి ఇలా వేల్పు జాతర ఈ నెల 23,24, 25 తారీకుల్లో ఘనంగా జరిగింది. మూడు రోజులుగా జరిగే ఈ జాతర ఊకె వంశస్థుల ఇల వేల్పు చిన తూల్ పెద్ద తూల్ స్వామిని అత్యంత ఆదివాసీ ధార్మిక సంప్రదాయాల నడుమ సంబురంగా నడిచింది. ఉయికె వంశస్థులు మహిళలు పురుషులు అనే తేడా లేకుండా అబాల గోపాలం డోలి వాయిద్యాల నడుము నృత్యాలు చేశారు. ఇలవేల్పులను అడవి నుండి పట్టుకొని రావడం అతర్వాత గద్దెలపై కొలువు తీర్చడం తర్వాత మళ్ళీ అడవికి పంపించడం ఈ తంతు మొత్తంగా 3రోజులు ఆసక్తిగా ముగిసింది"**




**తొలి సమయం డెస్క్ హైదరాబాద్ ఏప్రిల్ 26 :**
ఈ జాతర లో సుమారు 5 వేల ఊయికె వంశస్తులు వివిధ రాష్ట్రాలనుండి పాల్గొన్నారు. ఈ జాతరను నిర్వహించడానికి ముఖ్యంగా తలపతులు ఉయికె చంద్రయ్య, ఊకె లక్ష్మయ్య, ఉకె శంకర్ సర్పంచ్, సోమ్లగూడెం, ఛత్తీస్గఢ్, ఉకె బాలకృష్ణ, ఉయికె నాగేశ్వరరావు ,ఉయికె రాజబాబు, (వడ్డె) ఇర్కం రామయ్య, (అర్తి )అల్లం నర్సింగ రావులు సమన్వయంతో ఈ జాతరను విజయవంతం చేశారు.. ప్రధాన తలపతి ఉయికె చంద్రయ్య (తొలి తరం ఆదివాసీ) తొలి సమయం ప్రతినిధితో మాట్లాడుతూ ఇప్పటి వరకు మా ఊకె సంస్కృతి ఇలవేల్పు( పండుగ) జాతరను లాగుకొచ్చం, అప్పట్లో ఖర్చులు పెద్దగా ఉండేది కాదు, కానీ ఈ రోజుల్లో ఈ జాతర అర్థికంతో కూడుకున్న వ్యవహారం, మా తర్వాత తరాలు నడుపాలంటే మా వల్ల కాదు, ఖచ్చితంగా ప్రభుత్వం చేయూత నివ్వాలి అని వేడుకున్నారు.

**పూసం బాపనమ్మ ఉపాధ్యాయురాలు**
ఆదివాసీ జాతరలు రోజు రోజుకు కనుమరుగయ్యే ప్రమాదం పొంచి ఉన్నది. ఆదివాసీ కుటుంబాల నిస్సహాయత, పేదరికాన్ని ఆసరాగా చేసుకొని అన్య సంస్కృతి సంప్రదాయాలను అలవాటు చేస్తున్నారు. ఆదివాసీలుగా కొనసాగుతూనే ఇంకో అన్య సంస్కృతులు సంప్రదాయాలకు అలవాటు పడుతున్నారు. కనుక ఆదివాసీలు ఆలా పోకుండా ఉండాలంటే ఆదివాసి గుడాల్లో ఉండే తలపతులు, పటెల్లు, గుడెల సర్పంచ్ల ధ్రువీకరణతో రెవెన్యూ అధికారులు కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వాలి. అదే విదంగా మా (సంస్కృతి) ఇలవేల్పు పండుగలకు ప్రభుత్వం కనీసం లక్ష నుండి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించి, మా ఆదివాసీల సంస్కృతిని, మనుగడ ను కాపాడాలి.

చింతగొప్పు ఊకె వంశస్తులు జరుపుకునే ఇలవేల్పు జాతరకు ముఖ్య అతిధిగా హాజరు అయిన 9తెగల సమన్వయ కర్త, కోయ పుణ్యం ధర్మ ప్రచారక్ చుంచు రామకృష్ణ మాట్లాడుతూ.. 5వ షెడ్యూల్డ్ లోని ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలపై ముప్పేట దాడి జరుగుతోంది అని అన్నారు. ఆదివాసీల బ్రతుకుల్లో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నది అన్నారు, పర్యావరణాన్ని, ప్రకృతిని దేవుళ్ళు గా భావిస్తూ చెట్టును, పుట్టను గుట్టను దేవుళ్ళుగా కొలుస్తూ అడివమ్మ తల్లి ఒడిలో ఆదివాసి గట్టు గోత్రాల కుటుంబాలు సంవత్సరానికోసారి, రెండేళ్లకోసారి ఇలవేల్పుల జాతరలు చేసుకుంటారని అన్నారు. 5వ షెడ్యూల్ లోని అసలైన ఆదివాసీల పండుగలు కనుమరుగై పోతున్నాయని ఆవేదనపడ్డారు. వందల సంవత్సరాలుగా మూల ఆదివాసీలను ఇలవేల్పుల జాతరలు ఐక్యం చేసేవని అన్నారు, ఇప్పుడు ఆ పరిస్థితి లేదు అన్నారు.. అన్యమాత సంస్కృతుల సంప్రదాయాల పండుగలకు ప్రభుత్వము ఆర్థికంగా చేయూతనివ్వడం. ప్రభుత్వం మూల ఆదివాసీలను నిర్లక్ష్యం చేయడం వలన విధి లేని పరిస్థితుల్లో ఐదవ షెడ్యూల్లోని మూల ఆదివాసీల గూడెల్లో అన్యమత సంస్కృతులు సంప్రదాయాలు చోటుచేసుకోవడం దురదృష్టం అన్నారు. ఫలితంగా అడవుల్లో హాయిగా జీవించే ఆదివాసీలు అంతరించి పోయే ప్రమాదం ఎంతో కాలం లేదు అన్నారు. అందుకే అడవుల్లో ఆదివాసీల మనుగడ ఉండాలి అంటే ఆదివాసి సంస్కృతి సంప్రదాయాల, ఇలవేల్పుల జాతరలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలి అన్నారు, అడవుల్లో ఆదివాసీలను అన్య సంస్కృతుల వైపుకు ఆకర్షితులు కాకుండా మూల ఆదివాసి పండుగలకు ఆర్థికంగా చేయూతనిచ్చి.. ఆదివాసీల మనుగడకు తోడ్పడాలని అన్నారు.







TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101